रीजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

विधायी वि अनुभाग
राजभाषा खण्ड
डा. सं.........
तारीख.........

[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది



| | | | | |
|---|---|---|---|---|
| सं. २ | नई दिल्ली | सोमवार | १८ जून, २००१ / १२ ज्येस्ठा, भं १९२३ शक | खंड १२ |
| No. 2 | New Delhi | Monday | 18th June, 2001 / 12th Jyestta Bha, 1923 Saka | Vol. 12 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 18 జూన్, 2001 / 12 జ్యేష్ఠ, భా. 1023 శక | సంపుటము. 12 |



## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

*New Delhi, 13th September, 2000 / 15 Bhadrapadh,* Shu 1922 Saka

The Translation in Telugu of the following, namely :-

(1) The Child Marriage Restraint Act, 1929 (Act No. 19 of 1929); (2) The Dramatic Performances Act, 1876 (Act No. 19 of 1876); (3) The Dakshina Bharat Hindi Prachar Sabha Act, 1964 (Act No. 14 of 1964); (4) The Hindu Marriages (Validation of proceedings) Act, 1960 (Act No. 19 of 1960); (5) The Hindu Inheritance (Removal of Disabilities) Act, 1928 (Act No. 12 of 1928); (6) The Hindu Gains of Learning Act, 1930 (Act No. 30 of 1930); (7) The State Acquisition of Lands for Union purposes (Validation) Act, 1954 (Act No. 23 of 1954) and (8) The Professions Tax Limitation (Amendment and Validation) Act 1940 (Act No. 61 of 1949) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

(శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 13 సెప్టెంబర్, 2000 / 15 భాద్రపద, శు. 1922 శక*

ఈ క్రింది చట్టములు ; అనగా :-

(1) ది చైల్డ్ మ్యారేజ్ రెస్ట్రెయింట్ యాక్టు, 1929 (1929 లోని 19వ చట్టము); (2) ది డ్రామాటిక్ పర్‌ఫార్‌మెన్‌సెస్ యాక్టు, 1876 (1876లోని 19వ చట్టము); (3) ది దక్షిణ భారత హిందీ ప్రచార సభ యాక్టు, 1964 (1964లోని 14వ చట్టము); (4) ది హిందూ మ్యారేజెస్ (వ్యాలిడేషన్ ఆఫ్ ప్రొసీడింగ్సు) యాక్టు, 1960 (1960లోని 19వ చట్టము); (5) ది హిందూ ఇన్‌హెరిటెన్స్ (రిమూవల్ ఆఫ్ డిస్ఎబిలిటీస్) యాక్టు, 1928 (1928లోని 12వ చట్టము); (6) ది హిందూ గేన్స్ ఆఫ్ లెర్నింగ్ యాక్టు, 1930 (1930లోని 30వ చట్టము); (7) ది స్టేట్ అక్విజేషన్ ఆఫ్ ల్యాండ్స్ ఫర్ యూనియన్ పర్‌పొసెస్ (వ్యాలిడేషన్) యాక్టు, 1954 (1954లోని 23వ చట్టము); మరియు (8) ది ప్రొపెషన్స్ ట్యాక్స్‌లిమిటేషన్ (ఎమెండ్‌మెంట్ అండ్ వ్యాలిడేషన్) యాక్టు, 1949 (1949లోని 61వ చట్టము); యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# వృత్తి పన్ను పరిమితి (సవరణ చేయు మరియు శాసనమాన్యమొనర్చు) చట్టము, 1949

## (1949 లోని 61 చట్టము)

(26 డిసెంబరు, 1949)

### వృత్తి పన్ను పరిమితి చట్టము, 1941ని ఇంకను సవరించి, యునైటెడ్ ప్రావిన్సులలో పరిస్థితులనుబట్టియు, ఆస్తినిబట్టియు కొన్ని పన్నుల విధింపును శాసనమాన్యమొనర్చుటకైన చట్టము

యునైటెడ్ ప్రావిన్సెస్ డిస్ట్రిక్టు బోర్డుల చట్టము, 1922 (1922 లోని 10వ యు·పి· చట్టము) యొక్క 108వ పరిచ్ఛేదములోని ఖండము (టి) క్రింద పరిస్థితులనుబట్టియు ఆస్తినిబట్టియు విధించబడిన పన్ను, వృత్తి పన్ను పరిమితి చట్టము, 1941 (1941 లోని 20వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదము ద్వారా వృత్తులు, వ్యాపారములు, అజీవికలు లేక ఉద్యోగములపై పన్ను విషయమున విహితము చేయబడిన, సాలీనా ఏబది రూపాయల పరిమితికి లోబడియుండవలెనని న్యాయికముగ నిర్ణయింపబడినందునను;

మరియు యునైటెడ్ ప్రావిన్సులలో మునిసిపల్ లేక డిస్ట్రిక్టు బోర్డులచే పరిస్థితులనుబట్టియు, ఆస్తినిబట్టియు విధించబడిన పన్నులను, వృత్తి పన్ను పరిమితి చట్టము, 1941 లోని 2వ పరిచ్ఛేదము యొక్క అమలు నుండి మినహాయించు ప్రయోజనమునకై ఆ చట్టమును ఇంకను సవరించుట మరియు ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము విధించబడిన పన్నులను శాసనమాన్యమొనర్చుట ఉపయుక్తమైనందునను;

ఈ క్రింది విధముగ ఇందుమూలముగ శాసనము చేయడమైనది·

1· ఈ చట్టమును వృత్తి పన్ను పరిమితి (సవరణ చేయు మరియు శాసనమాన్యమొనర్చు) చట్టము, 1949 అని పేర్కొనవచ్చును· సంగ్రహనామము·

2· (రద్దు చేయబడినది·)

3· తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో తద్విరుద్ధముగ ఏమి ఉన్నప్పటికిని— ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము, పరిస్థితులను బట్టియు ఆస్తిని బట్టియు విధించబడిన పన్నును శాసనమాన్య మొనర్చుట·

(i) యునైటెడ్ ప్రావిన్సెస్ మునిసిపాలిటీస్ చట్టము, 1916 (1916 లోని 2వ యు·పి· చట్టము) యొక్క 128వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (1) లోని ఖండము (9) క్రింద గాని,, యునైటెడ్ ప్రావిన్సెస్ డిస్ట్రిక్టు బోర్డుల చట్టము, 1922 (1922 లోని 10వ యు·పి· చట్టము) యొక్క 108వ పరిచ్ఛేదములోని ఖండము (టి) క్రింద గాని, ఈ చట్ట ప్రారంభమునకు పూర్వము పరిస్థితులను బట్టియు ఆస్తినిబట్టియు విధింపబడిన పన్ను ఏదియు, సదరు చట్టము ద్వారా విహితము చేయబడిన సాలీనా ఏబది రూపాయల పరిమితికి మించినదను ఆధారముపై మాత్రమే, శాసనమాన్యము కానిదనిగాని, ఎప్పుడైనను శాసనమాన్యము కానిదై యుండినదనిగాని భావించబడరాదు; మరియు ఏదేని అట్టి పన్ను విధింపు యొక్క శాసనమాన్యత ఏ న్యాయస్థానములోను ప్రశ్నవ్యము కారాదు; మరియు

(ii) ఖండము (i) లో నిర్దేశించబడిన పన్నులోని ఏదేని భాగము అందు నిర్దేశించబడిన పరిమితికి మించియున్నదను ఆధారముపై మాత్రమే ఆ భాగమును వాపసు పొందగోరు ఎట్టి క్లెయిమునైనను ఏ న్యాయస్థానముగాని గ్రహించరాదు; లేక ఆ ఆధారముపై అట్టి పన్నులో ఏదేని భాగము వాపసు చేయవలెనని ఆదేశించు ఎట్టి డిక్రీనిగాని, ఉత్తరువునుగాని అమలుపరచరాదు.

1949 లోని 17వ అధ్యాదేశపు రద్దు. 4. వృత్తి పన్ను పరిమితి (సవరణ చేయు మరియు శాసనమాన్యమొనర్చు) అధ్యాదేశము 1949 (1949 లోని 17వ అధ్యాదేశము) ఇందుమూలముగ రద్దు చేయడమైనది.

సుభాష్. సి. జైన్,
కార్యదర్శి, భారత ప్రభుత్వము.